సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కల్హేర్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీగా సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిబాబా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట మండలంలోని రామ్‌రెడ్డిపేట గ్రామంలో బుధవారం ఇంటింటికీ తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి హస్తానికే ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు పూర్తిగా కాగానే ఉపాధి హామీ కూలి రోజుకు రూ.250 నుండి 500 రూపాయలు వరకు పెంచబోతున్నామన్నారు. ఇక్కడి గ్రామీణ ప్రాంతాలు బాగుపడాలంటే ఎంపీగా సురేష్ కుమార్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

నీలం మధుకు మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

మెదక్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం తంగడపల్లి గ్రామంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మతోన్మాద, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న, రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్న బీజేపీ ఓడించాలన్నారు. ఇండియా కూటమి లో భాగంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, సదాశివపేట మండల నాయకులు మల్లేశం, యోసబ్, ఆంజనేయులు, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ సిబ్బంది నిబ్దతతో విధులు నిర్వహించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

పోలింగ్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్. రాజు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో గల 313 పోలింగ్ కేంద్రాల వెల్ఫేర్ ఆఫీసర్‌లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి రూ.4000 చొప్పున 313 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన డబ్బు లను సంబంధిత అధికారులకు అందచేశారు. అదే విధంగా పోలింగ్ విధులకు వచ్చే అధికారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ఎండల దృష్ట్యా ఓటర్‌లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో టెంట్ సౌకర్యం, నీటి సౌక ర్యం, వీల్‌చైర్ లాంటి వసతు లు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌లు, ఎంపీ డీఓలు, డీఎల్‌పీఓలు, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జోగిపేటలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం





నవతెలంగాణ-జోగిపేట

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బుధవారం జోగిపేట మున్సిపల్ పరిధిలోని 10,11,12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోనాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని కోనాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనాపూర్ మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ..గతంలో మన గ్రామంలో చేసినటువంటి అభివృద్ధి గురించి, పథకాల గురించి, ఓటర్లకు తెలియజేశామన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో గ్రామాభివృద్ధి జరిగిందన్నారు. నాడు ఎమ్మెల్యేగా లేకపోయినా నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే.. ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

కొత్త ఇంటికి నీళ్లు పడుతుండగా.. కరెంట్ షాక్

ఇంటి యజమాని మృతి

నవతెలంగాణ-దుబ్బాక

కోటి ఆశలతో నూతనంగా నిర్మించుకుంటున్న కొత్త ఇల్లు.. ఆ ఇంటి యజమాని మృతికి వేదిక అయింది. ఈ ఘటన దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడ్ గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ప్రకారం.. అదే గ్రామానికి చెందిన వడ్డే వల్లెపు రాములు (55) కూలి పని చేసకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ మధ్యనే కొత్త ఇంటి నిర్మాణం చేపట్టారు. ప్రతిరోజు లాగే ఇంటికి నీరు పడుతున్న క్రమంలో పట్టుకున్న మోటార్‌కు కరెంటు తీగ తగలడంతో రాములు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



జహీరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు మద్దతుగా బుధవారం జహీరాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మండలంలోని గంగ్వార్, ముంగి, చౌరస్తా గుండా ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీతో భారీగా తరలివెళ్లారు. వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, బలవంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సిద్ధిలింగయ్య స్వామి, టేకుర్ నాగేష్, అశ్విన్ పాటిల్, సునిల్ తదితరులు వెళ్లారు.



శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసామని.. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రజలకు నమ్మకం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బుధవారం కేంద్ర బలగాలతో మండల కేంద్రంతో పాటు గుండారం గ్రామంలో ప్రధాన రోడ్లపై కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ఎస్ఐ నిర్వహించారు. సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, ససస్త్ర సీమాబల్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

కేంద్రంలో ఇండియా కూటమిదే సర్కార్

- రాష్ట్రంలో 6, కేంద్రంలో 5 న్యాయ హామీలు..
- కోటేశ్వరుల్ని కాపాడేది బీజేపీ.. పేదల పార్టీ కాంగ్రెస్
- రాష్ట్ర మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-దుబ్బాక

'బీజేపీ అంటేనే కోటీశ్వరుల్ని కాపాడే పార్టీ. లక్షల కోట్ల రూపాయలను కోటీశ్వరులకు దోచిపెడుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీ మాత్రమే. నిరుపేదలకు మాత్రం రూపాయి కూడా ఇవ్వదు. కాంగ్రెస్ పేదల పార్టీ. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్. రాష్ట్రంలో 6 గ్యారంటీలు, కేంద్రంలో 5 న్యాయ హామీలతో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. కేంద్రంలో ఇండియా కూటమిదే సర్కారు ఏర్పాటు అవుతుంది. ఇందిరమ్మ పోటీ చేసి ప్రధాని అయిన ఈ మెదక్ నేల నుండి నీలం మధు ముదిరాజ్ ను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపించండి.' అని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు. కవిత విడుదల కోసం బీజేపీతో కేసీఆర్ అంతర్గత ఒప్పందం చేసుకున్నారని, రాష్ట్రాన్ని కేసీఆర్ ,దేశాన్ని మోదీ లూటీ చేశారని విమర్శించారు. దుబ్బాక మండల పరిధిలోని సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆమె మాట్లాడారు. కేంద్రం నుండి నిధులు తెస్తానని ప్రగల్బాలు పలికిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ కేంద్రం నుంచి తెచ్చిన నిధుల జీవో ఒక్క కాపీనైనా చూపించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి రూ.40 కోట్ల నిధులు తెచ్చాడని గుర్తు చేశారు.



మోసపూరిత హామీలతో ఓట్లడగడానికి వస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పార్లమెంట్ లో నీలం మధు ముదిరాజ్ అడుగు పెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని చేనేత సహకార సంఘాన్ని సందర్శించి నేతన్నల కష్టాలను అడిగి తెలుసుకున్నారు.నేతన్నలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆ తర్వాత మండల పరిధిలోని రాజక్కపేట గ్రామంలో 'మల్లికార్జున యాదవ సంఘం సభ్యులు' సుమారు 120 కుటుంబాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. కాంగ్రెస్‌లో చేరికైన వారిలో యాదవ సంఘం అధ్యక్షులు కొరివి పరశురాములు,పెరుగు లచ్చయ్య,తిరుపతి,అపోతుల దేవయ్య,పెరుగు కొమురయ్య పలువురున్నారు.అనంతరం పురపాలిక కేంద్రంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో మంత్రి పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్,కొంగర రవి,కడుదూరి నరేందర్ రెడ్డి, నర్మెట యేసురెడ్డి, మంద శ్రీనివాస్,ఉషయ్యగారి రాజిరెడ్డి, సల్కం మల్లేశం యాదవ్,మామిడి మోహన్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, మట్ట కిషన్‌రెడ్డి, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మల్లన్నసాగర్ నిర్వాసితుల ఊసురుబోసుకున్నది..

నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ నిర్వాసితుల ఊసురుబోసుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మట్టి గొట్టుకపోయిందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. మండల కేంద్రంలో మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముది రాజ్ రోడ్ షోలో మంత్రి మాట్లాడుతూ.. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేసి వందల కుటుంబాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఆగం చేసిందన్నారు. వారికి ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో ఇప్పటికే రూ.40 కోట్ల నిధులను పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు చేసినట్టు తెలిపారు. జగన్ కోడి కత్తి లాగా.. ఇక్కడ గెలుపొందిన ఎమ్మెల్యే పొట్టలో కత్తి పొడిపించుకొని మిమ్ములను మభ్యపెట్టి ఓట్లు వేసుకొని గెలుపొందరని దుయ్యబట్టారు. ఉపఎన్నికల్లో గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు కేంద్రంలో తమ ప్రభుత్వం ఉందని.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి.. కేంద్రం ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయన్న తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. ఒకవేళ తెస్తే ఈ సెంటర్‌కు జీవో కాపీని చూపించాలని సవాల్ విసిరారు. మిమ్ములను



మోసం చేసి గెలిచిన వ్యక్తి ఈ రోజు మళ్లీ ఎంపిగా మీ ముందుకు వస్తున్నాడు అంటూ ప్రజలను ఉద్దేశించి అన్నారు. అప్పుడు పని చేయని రఘునందన్ రావు ఇప్పుడు ఎంపీగా గెలిస్తే పని చేస్తారా అని ప్రశ్నించారు. మోసపూరిత మైన మాటలు చెప్పే నాయకులకు దయచేసి ఓటు వేయొద్దని.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు నీలం మధు ముదిరాజ్, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ లత నరేందర్ రెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమిషనర్‌ను ఆ బాధ్యతల నుంచి తొలగించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.అశోక్, బి.సాయిలు డిమాండ్ చేశారు. స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపునకు ఆటంకంగా ఉన్న టెట్‌పై ఎస్సీటిఈ వివరణ తీసుకోవాలని పదేపదే విన్నవిస్తే.. గత ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ రాసి రహస్యంగా ఉంచారన్నారు. అయితే ప్రధానోపాధ్యాయులకు వారు పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎస్సీటిఈ నుంచి వివరణ లేఖ వచ్చిందన్నారు. కానీ ఈ లేఖను విద్యాశాఖ కమిషనర్ బహిర్గతం చేయకుండా.. ఉపాధ్యాయులందరినీ మానసిక



ఆందోళనకు గురి చేసిందన్నారు. అంతేకాకుండా అందరినీ టెట్‌కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వృథా చేయించారని ఆరోపించారు. గత మూడేండ్లుగా కమిషనర్ పనితీరు బాగా లేదని, ఉపాధ్యాయులు, సంఘాలు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికలు ముగిసేలోగా ఎస్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్‌ను నియమించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గురుకులాల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు వాయిదాల డీఏలను విడుదల చేయాలని, గత పీఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, కాశీనాథ్, ఎం.సువర్ణ, కోశాధికారి పి.శ్రీనివాసరావు, కార్యదర్శులు బి.సాయితేజ, బి. అరుణశ్రీ, వి.అనురాధ, సింహాచలం, కృష్ణంరాజు నాయకులు విజయానంద్ జగన్మోహన్, జ్యోతి, సుచరిత, శ్యాంప్రసాద్, జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కిష్టయ్యపల్లిలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం, కిష్టయ్యపల్లి గ్రామాల్లో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీల మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జానా బాయి,మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్, నారబోయిన శ్రీనివాస్, సత్యం, అర్జున్ జిన్నారం మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, కిష్టయ్య పల్లి కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె సత్యం, చిటుకుల అర్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నీలం మధు గెలుపు కోసం ప్రచారం

నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని 16, 18 వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ నీలం మధుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కసిని రాజు, మేకల అరుణ్ కుమార్, ఆరిఫ్, ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్, చిత్తారి యాదగిరి, శాంత కుమార్, షఫీ, రఫిక్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిస్తేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది

- అభివృద్ధి చేసిందేం లేక మత రాజకీయాలు చేస్తున్న మోడీ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు
- 'బీజేపీ బంధిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్ విడుదల

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్పొరేట్ శక్తులతో జతకట్టిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓడిస్తేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలమని, మతోన్మాద కార్పొరేట్ విధానాల వల్ల బీజేపీ పట్ల దేశవ్యాప్తంగా వ్యతిరేకత పెరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. కేవల్ కిషన్ భవన్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సీపీఐ (ఎం) రాష్ట్ర



కమిటీ అధ్వర్యంలో ముద్రించిన 'బీజేపీ బంది ఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏం లేకనే మతరాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. బీజేపీ పాల నలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అండతో దేశ, విదేశీ బడా కార్పొరేట్లు లక్షల కోట్ల రూపాయలను కొల్లగొట్టారన్నారు. ప్రజాస్వామ్య కల్గిన మన దేశంలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడా లన్నారు. గతంలో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతి రేకంగా ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. పదేళ్ల మోడీ పాలన అప్రకటిత ఎమర్జెన్సీని, నయా ఫాసిజాన్ని తలపి స్తోందన్నారు. పీకల్లోతు అవినీతి, అక్రమాల్లో కూరు కుపోయిన బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలలో ఇంటికీ సాగన ంపాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి వేదికలో భాగ స్వామ్యమైన కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, మానిక్, ఆఫీస్ కార్యదర్శి కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో శ్రమదోపిడీ..

- కార్మికులను రూముల్లో బంధించి చిత్రహింసలు పెడుతున్న యాజమాన్యం?
- యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి
- సీఐటీయూ అండతో రిలీజ్ అయిన కార్మికులు

నవతెలంగాణ-సంగారెడ్డి

మండల కేంద్రంలో గల ఇటుక బట్టీల్లోకి వివిధ రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకొని యాజమాన్యాలు శ్రమదోపిడికి గురి చేస్తున్నాయని.. అంతేకాకుండా వారిని రూముల్లో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రాంతంలోని ఇటుక బట్టీలను సందర్శించి.. బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు విముక్తి కలిగించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. సంగారెడ్డి మండలంలోని అనేక గ్రామాల్లో ఇటుక బట్టీలు నడిపిస్తున్న యాజమాన్యాలు కార్మికులకు రక్షణ కల్పించడం లేదన్నారు. కార్మికులను అనేక రాష్ట్రాల నుంచి ఇక్కడ తెచ్చుకొని పని చేయించుకుంటూ.. వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వట్లేదన్నారు. శ్రమ దోపిడీకి గురి చేస్తున్న ఇటుకబట్టిల యాజమాన్యాలపై చర్య తీసుకోవాలన్నారు. కార్మికులతో 18 గంటలు పని చేయించుకుంటూ.. వారికి కనీస వేతనం అమలు చేయకపోవడం చాలా దారుణమన్నారు. పనిచేయకపోతే చిన్నచిన్న రూముల్లో కార్మికులను బంధించి చిత్రహింసలు పెడుతున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం



చాలా దారుణమన్నారు. పని చేయకపోతే నలుగురు కార్మికులను కొట్టి చిత్రహింసలు పెట్టారని.. ఇప్పుడు ఆ కార్మికులు ఎక్కడున్నారో తెలియని పరిస్థితిలో మిగిలిన వారు ఉన్నారన్నారు. ఇంత జరుగుతున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై చర్య తీసుకోకపోవడం అన్యాయమన్నారు. జిల్లా అధికారులు వెంటనే ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించి యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను ఐక్యం చేసి సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజేష్, యాదయ్య, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని దర్గా మజీద్ కమిటీ అధ్యక్షులు హాశం అలీ బీఆర్ఎస్‌ను వీడి.. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు వెంకటాపూర్ గ్రామస్తులు 50 మంది బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీ మారినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ సెట్, బాబా సలీం అమర్, వెంకటాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



లోటస్ పరిశ్రమలో కార్మికుడు మృతి

కంపెనీ గేటు వద్ద మృతదేహంతో కుటుంబీకులు బైటాయింపు..

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని నస్తీపూర్ గ్రామ శివారులో గల లోటస్ పరిశ్రమలో మంగపూర్ గ్రామనికి చెందిన సత్యనారాయణ అనే కార్మికుడు కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే బుధవారం అతడు విధుల్లోకి వెళ్లగా.. ఒక్కసారిగా కిందపడి స్పృహ కూలిపోయాడు. వెంటనే అతన్ని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబీకులు, గ్రామస్తులు కంపెనీ ముందుఆందోళన చేపట్టారు. చివరకు యాజమాన్యం దిగివచ్చి మృతుడికి రూ.8 లక్షలు నగదుతో పాటు మృతుడి భార్యకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రమాదపు అంచుల్లో భారతదేశం

- రక్షించాల్సింన బాధ్యత ప్రతి పౌరునిది..
- భారత్ జోడో అబ్యాన్ సభ్యులు ప్రొఫెసర్ సుకుమార్

నవతెలంగాణ-జహీరాబాద్

భారతదేశం ప్రస్తుతం ప్రమాదపు అంచుల్లో కొనసాగుతుందని.. దేశ లౌకిక వాదానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భారత్ జోడో అభ్యాన్ సభ్యులు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుకుమార్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని సిద్ధి హోటల్లో భారత్ జోడో అభ్యాన్ పార్లమెంట్ ఇన్చార్జి న్యాయవాది రమణారెడ్డితో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2000లో అన్నా హాజరైతోపాటు పలువురు ప్రొఫెసర్లు న్యాయవాదులు కలసి ఇండియా అగెన్స్ట్ కరప్షన్ అనే నినాదంతో సమైక్యంగా ఏర్పడి భారత దేశంలో జరుగుతున్న సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారన్నారు. నాటి ఉద్యమంలోనే కేజ్రీవాల్ లాంటి మహానుభావులు 'కచ్చ రేకు హరాని కే లియే కచరేమే ఉత్తర్నపడేగా' అని పార్టీని ఏర్పాటు చేయగా.. నేడు రెండు



రాష్ట్రాల్లో ఆ పార్టీ పాలనకు వచ్చిందన్నారు. తమ భారత్ జోడో ఉద్యమానికి ఏ పార్టీతో సంబంధం లేదన్నారు. కేవలం భారత దేశ లౌకికవాదాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు. అందులో భాగంగానే దేశంలోని ఎన్నో రాష్ట్రాల్లో పర్యటించి ఆ రాష్ట్రాల్లో ఉన్న బలహీనతలను పరిశీలించామన్నారు. ఎక్కడైతే బీజేపీ వ్యతిరేక పార్టీలు అతి తక్కువ ఓట్లతో ఓడిపోయారో ఆయా నియోజకవర్గాల్లో తాము గత రెండు మూడేండ్లు నుండి పనులు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. దేశంలోని 125 పార్లమెంట్ కేంద్రాల్లో తమ సంస్థ చైతన్య కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. అణగారిన వర్గాలను సంఘటితపరిచి మతతత్వ శక్తులను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించినట్టు గుర్తు చేశారు. వెస్ట్ బెంగాల్లో మమతా బెనర్జీకి తమ మద్దతు ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే తమ లక్ష్యమన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ 80 కోట్ల మంది నిరుపేదలుగా సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా బియ్యాన్ని తీసుకుంటున్నారంటే దేశం ఎంత అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. దేశంలోని సంపద మొత్తం కేవలం ఐదు మంది సంపన్నులకు మాత్రమే చేరుతుందని.. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు గ్రహించకూడదనే లక్ష్యంతో దేవుండ్ల పేరుతో మతవిద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని విడదీసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. బీజేపీ కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ సమావేశంలో అధ్యక్షులు డిక్కీ కార్యదర్శి జనార్ధన్, ఎంపిజే అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, వివిధ సంఘాల నాయకులు రాజు షత్కార్, సంగప్ప, అర్షద్ మక్షుద్, అజాష్ పాషా, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి



పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడిగిస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా పోస్టల్ బ్యాలెట్ ఓటు కొరకు నమోదు చేసుకొనడానికి వీలులేదని, నిర్ణీత సమయంలో నమోదుచేసుకుని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోలేని వారికి ఈ అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అత్యవసర విభాగ ఉద్యోగులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం.. మరింత అభివృద్ధి సాధిద్దాం

నవతెలంగాణ-జహీరాబాద్



పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని.. అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్దామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంచార్జి దేవిప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, షైక్ ఫరీద్, 13, 2 వార్డు అధ్యక్షులు ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నేటి హరీశ్‌రావు రోడ్‌షోను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు నేడు(గురువారం) సంగారెడ్డి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన రోడ్ షోను విజయవంతం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయంత్రం 5 గంటలకు సంగారెడ్డిలోని ఐబి సెంటర్ నుంచి అంబేడ్కర్ విగ్రహం సెంటర్ వరకు, అక్కడి నుంచి మదీనా చౌరస్తా, అక్కడి నుంచి ఫౌజీ చౌరస్తా, నాల్సాబ్ గడ్డ వరకు రోడ్ షో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఈనెల 10 వరకు పోస్టల్ బ్యాలెట్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈనెల 10 వరకు పోస్టల్ బ్యాలెట్‌ను పొడిగించినట్టు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి దేవుజా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జిన్నారంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత పదేండ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి పనులు చేపట్టారని.. కాబట్టి మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ స్థాయిలో గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి , శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, నీలం మోహన్, ఏర్పులలింగం,టెంట్ హౌస్ శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ గౌడ్ నిఖిల్ గౌడ్, డప్పు నాని, ఈదిగాని లింగం తదితదిరులు పాల్గొన్నారు.

నేడు జోగిపేటలో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15, 17వ వార్డుల్లో నేటి(గురువారం) ఉదయం నుంచి ఏడు గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌కు మద్దతుగా ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లను పెట్టిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు తొలగిస్తుందన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గడ్డపోతారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నీరుడి శ్రీనివాస్ బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు జిన్నారం మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్. జినాల్ ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ ఎంపీటీసీ జానా బాయి , మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్ బృందం కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ప్రచారాన్ని మరింత ఉధృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్. జినాల్ ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ ఎంపీటీసీ జానా బాయి , మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్,మేదరి శంకరయ్య,కోటేష్ గౌడ్, భాస్కర్, రాళ్లకత్వ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని రేజింతల్‌తో పాటు పలు గ్రామాల్లో బీజేపీ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ మరోమారు అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో బీజేపీ మండల నాయకులు, ప్రముఖ న్యాయవాది పాండురంగారెడ్డి, శివాజీ రావు పాటిల్, మోహన్ రెడ్డి, గోవింద్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- ఈనెల 13న పోలింగ్ నిర్ణీత సమయానికి ప్రారంభించాలి
- బీఎల్‌ఓలు, సూపర్వైజర్లు, సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్లో బుధవారం జరిగిన మెదక్ పార్లమెంట్ పరిధిలోని పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బీఎల్వోలు, సూపర్వైజర్లు, సెక్టోరియల్ అధికారులు మున్సిపల్ కమిషనర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల కమిషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. బిఎల్ వోలు వోటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను ఓటర్లకు 100శాతం అందించాలన్నారు. ఓటర్ స్లిప్పులు అందించిన వెంటనే ఓటర్ల నుండి రసీదులు తీసుకోవాలన్నారు. బ్రెయిలీ లిపిలో వచ్చే స్టిక్కర్లను బ్యాలెట్ యూనిట్లకు అతికించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాల ఏర్పాటు చేయాలని వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు ఇబ్బంది పడకుండా అవసరం మైన అన్ని రకాల చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో నీడ కోసం షెడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఎండలో నిలబడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. క్యూలైన్ వెంట షెడ్లను, మంచినీళ్ల ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ సెక్రెటరీ ఎంపీడీవోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు ఇందుకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లను చైతన్య పరచాలన్నారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే మహిళా సిబ్బందికి బస ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పోలింగ్ కేంద్రం సర్వే లైన్స్ సీసీటీవీ నిఘాలో ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎఎన్ఎం, ఆశ వర్కర్‌తో, మెడికల్ కౌంటర్లు ఏర్పాటు చేయా లన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు బియు యూనిట్ల పంపిణీకి రూట్‌ల వారీగా అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. మైక్ అనౌన్స్ కూడా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, కౌంటర్లో ఏర్పాటు రూట్ల వారీగా చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సిబ్బంది మొత్తం పోలింగ్ స్టేషన్లకు వెళ్లేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందికి గ్రామాల్లో అవసరమైన భోజనం ఏర్పాట్లను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ముందు రోజు రాత్రి పోలింగ్ రోజు నాణ్యమైన భోజనం, ఫలహారాలు అందించాలని తహసీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎమ్ పిడఓలను ఆదేశించారు. 13వ తేదీన పోలింగ్ ప్రారంభానికి ముందే రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మార్పులు నిర్వహించి మాక్ లెక్కించి తర్వాత ఈవీఎంలకు వివి ప్యాడ్‌లకు బియులకు సీలింగ్ ప్రిసైడింగ్ అధికారులు చేయాలన్నారు. ఎక్కడైనా ఈవీఎంలు మొరాయిస్తే వెంటనే సెక్టోరియల్ అధికా రులు, ఈవీఎం నోడల్ అధికారికి సమాచారం అందించాలన్నారు. అందుకు అవసరమైన ఈవీఎంలు సెక్టోరియల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలను సెక్టోరి యల్ అధికారులు తమ ఉన్నతాధి కారులకు తెలియజేయా లన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా వివరాలను వెంటవెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేస్తున్న పటాన్‌చెరు సెగ్మెంట్ టీఆర్‌సి ను పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, ఏఆర్‌ఓ దేవుజా సెక్టార్ అధికారులు, బీఎల్‌ఓ సూపర్ వైజ‌లు, బీఎల్‌ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల దృష్ట్యా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలింగ్ డే రోజు నుంచి 72 గంటల పాటు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎస్ఓపి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌హెచ్ఓలు తమ ఏరియాలో గల క్రిటికల్, నార్మల్ పోలింగ్ స్టేషన్‌లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ డేకు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాల్లో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ నియోజకవర్గంలో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఎస్‌హెచ్ఓలకు సూచించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అందించిన మహా ఆయుధం 'ఓటు హక్కు'.. కాబట ప్రజాస్వామ్య రక్షణ కోసం విలువైన ఓటుతో మీవంతు బాధ్యత పోషించాలన్నారు.



గుబ్బడి సంఘమేశ్వర స్వామిని దర్శించుకున్న నరోత్తం దంపతులు

నవతెలంగాణ-జహీరాబాద్

వివాహ వార్షికోత్సవం సందర్భంగా టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ వై.నరోత్తం సతీసమేతంగా ఝరాసంఘం మండలంలోని కుప్పానగర్ గ్రామంలో గల శ్రీ గుబ్బడి సంఘమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆలయ చేర్మెన్ పండరి నాథ్, మాజీ సర్పంచ్ శంకర్, జి.నర్సింలు,లక్ష్మణ్, నారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నాయకులు పార్టీ మారినా.. కార్యకర్తలు మాతోనే ఉన్నారు



నవతెలంగాణ-కల్హేర్

కొంతమంది నాయకులు ఇతర పార్టీలోకి వెళ్లినా.. కార్యకర్తలు మాత్రం ఎల్లవేళలా తమతోనే ఉన్నారని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఆ కొంత మంది వల్ల తమ పార్టీకి వచ్చే నష్టమేమి లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్గపూర్ మండలంలోని కడ్పల్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామానికి చెందిన కొందరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయి కండువా మార్చుకున్నారన్నారు. కానీ ఒక్కరోజులోనే తిరిగి సొంత గూటికి వచ్చారన్నారు. వారు తిరిగి పార్టీలో చేరిన సందర్భంగా గ్రామంలో ఎన్నికల సమావేశ కార్యక్రమా న్ని ఏర్పాటు చేసి.. తనను ఆహ్వానించి తమ మద్దతు బీఆంఎస్‌కే అని హామీ ఇచ్చారన్నారు. కాగా బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మహిపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, సాయగౌడ్, యాదవరావు గ్రామ ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి, నాయకులు గూడూరి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం మరింత ముమ్మరం

- చేరికలపై కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక దృష్టి
- మంత్రి సమక్షంలో తాజాగా వంద మంది హస్తం గూటికి

నవతెలంగాణ-వట్‌పల్లి



ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థులు ప్రచారాలను ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సురేష్ శేఖర్, బీజేపీ అభ్యర్థి బీబీ పటేల్, బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌లు రెండు దఫాలుగా ప్రచారాలతో పాటు రోడ్ షోలను పూర్తి చేశారు. అయితే ప్రచారంతో పాటు.. అధికార పార్టీ నాయకులు చేరికలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి వలసల జోరు సాగుతున్నది. తాజాగా మంత్రి దామోదర రాజనర్సింహా ఆధ్వర్యంలో ఓ వంద మంది హస్తం గూటికి చేరారు. గత ఐదు రోజులుగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. దుద్యాల నుంచి తాజా మాజీ సర్పంచ్‌తో పాటు మరి కొంతమంది పాలడుగు, బిజిలి పూర్, దరఖాస్తు పల్లి, షాద్నగర్ ఆలియాస్ గట్టుపల్లి, కాదీ రాబాద్, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి కృషితో మంత్రి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. కాగా ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీలో చేరిన వారందరికీ మంత్రి సూచించారు.

నీలం మధును గెలిపించండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య కార్మిక కర్షక ప్రజానీకానికి పిలుపునిచ్చారు. మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో గల వివిధ కాలనీల్లో ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కే.రాజయ్య మాట్లాడుతూ.. మధును భారీ మెజర్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఇండియా కూటమి అధికంరంలోకి రావాలన్నారు. ప్రజల మధ్య బిజెపి చీలికలు చేస్తున్నదన్నారు. ఏడాడు కూడా బీజేపీ ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మతోన్మాద ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడడం కోసమే కమ్యూనిస్టులు ఇండియా కూటమికి మద్దతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు వీఎస్ రాజు, మల్లేశం, ఏడుకొండలు, లాఖాన్ ,జైపాల్, రాములు ,వెంకట్, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, విట్టల్, బిలాల్, నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం

నవతెలంగాణ-కల్హేర్



పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆలోచించి.. వారి సంక్షేమానికి కృషి చేసేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. 6 గ్యారంటీల్లో 5 గ్యారెంటీలు అమలు చేసిందన్నారు. గతంలో తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒకే సంతకంతో 16 తాండలకు కరెంట్ అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ నాయకుడు రాహుల్ గాంధీ 5 న్యాయలతో వస్తున్నాడని.. వాటితో ప్రతీ పేదొడికి న్యాయం జరుగు తుందన్నారు. తాను గెలిచిన 4 నెలల్లోనే రూ.50 కోట్లు విలుచేసే అభివృద్ధి పనులు చేశానన్నారు. ఈ 5 ఏండ్లల్లో తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబె ట్టుకుంటానన్నారు. అలాగే ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి సురేష్ కుమార్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ శశికళ యాదవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, మం డల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) వివాదం పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపునకు అడ్డుగా ఉన్న టెట్ విషయంలో ఎన్సిటిఈ వివరణ తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో అనేకమార్లు విన్నవించామన్నారు. చివరికి ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం విద్యాశాఖ లేఖ రాసిందన్నారు. ప్రధానోపాధ్యాయులకు పనిచేస్తున్న పాఠశాలల స్థానంలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదంటూ పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్సిటిఈ నుంచి వివరణ వచ్చినప్పటికీ దానిని వెల్లడించలే దన్నారు. దాంతో ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురిచేయడంతో పాటు టెట్ దరఖాస్తు చేయించడం ద్వారా లక్షల రూపాయలు వృథా చేయించారన్నారు. కనుక ఎన్సిటిఈ టెట్‌కు సంబంధించిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయుల మానసిక ఆందోళన సంక్షోభానికి కారణమైన విద్యాశాఖ కమిషనర్ దేవసేనపై చర్యలు తీసుకోవాలని.. ఆపదవి నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్, కంగ్టి మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు హరిసింగ్, రాజు, అంజయ్య, స్వామి టీఎస్‌యూటీ ఎఫ్ నాయకులు జైపాల్, ప్రభాకర్, మద్దెల మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి ఆవు మృత్యువాత

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామ మల్లేష్ అనే రైతుకు సంబంధించిన ఆవు.. మంగళవారం కురిసిన అకాల వర్షానికి మృత్యువాత పడింది. దాని విలువ రూ.80,000 ఉంటుందని బాధిత రైతు వాపోతున్నాడు. ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.



సీపీఎం, కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో సిపిఎం, కాంగ్రెస్ నాయకులు కలిసి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వము రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో ప్రకటించి ఏ ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదన్నారు. ఉన్న ఉద్యోగాలను తీసేసి ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటుపరం చేసిందన్నారు. రైతులకు నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. బిజెపి ప్రభుత్వము కార్మికులకు సరైన సౌకర్యాలు కల్పించలేకపోతుందన్నారు. మెదక్ నియోజకవర్గంలోని కార్మికులు, కర్షకులు వాణిజ్య వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదుకు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ నీలం బాబు, బోయిని చంద్రం, నాగరాజు, మల్లేష్, ఎల్లం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్ సమక్షంలో చేరికలు



నవ తెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తొలిగింది. బుధవారం మండల పరిధిలోని బొడ్మట్పల్లిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అవినాష్‌తో పాటు 20 మంది పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతను పెంచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల నాయకులు మల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ, కిశోర్, లక్ష్మణ్, బొడుట్పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, నాయకులు మహేష్‌రెడ్డి, వినోద్‌కుమార్, భూషణం, సందీప్ గౌడ్. మంధీర్, గోపాల్, ధనుంజయ, క్రిష, బాలయ్య, నాగప్ప, శంకర్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన

నవ తెలంగాణ-నర్సాపూర్



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కార్యక్రమానికి రాహుల్ గాంధీ రాకతో ఎంపీ అభ్యర్థికి మరింత బలం చేకూరుతుందని దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. బుధవారం రాహుల్ గాంధీ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి కొండ సురేఖ, కేరళ రాష్ట్ర ఎంపీ కే సురేష్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ గత పది సంవత్సరంలో కెసిఆర్ నర్సాపూర్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యేగా ఉండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నా ఒక్క పైసా కూడా నియోజకవర్గానికి తీసుకురాలేరని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ప్రాజెక్టుల పేరిట ప్రజల భూములను గుంజుకొని కేసీఆర్‌కు కట్ట పెట్టాడని ఆమె మండిపడ్డారు. ఇందిరా గాంధీ మెదక్ జిల్లా నుంచి ఎంపీగా గెలిచి ప్రధానమంత్రి అయి మెదక్ జిల్లాను అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేశారని ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన నీలం మదు బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ప్రజల నాయకుడని అన్నారు . ఈ భారీ బహిరంగ సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు అందరు కలిసికట్టుగా నిలబడి రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ బహిరంగ సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు మూడు గంటల వరకు సభ స్థలానికి చేరుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుహాసిని రెడ్డి, సుజాత, కరుణాకర్ రెడ్డి, శేష సాయి రెడ్డి, నవీన్ గుప్తా, చింతల వెంకట్రామిరెడ్డి, హబీబ్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, మల్లేశం, సురేష్ నాయక్, హంసి బాయ్, రవీందర్ రెడ్డి, కమల పుల్ సింగ్, లలితా నర్సింగ్ నాయక్, బండారు గంగాధర్, ఉదయ్, రిజ్వాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యం

ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



నిరుపేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓట్లేసి బారీ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి సూచించారు. బుధవారం మనోహరాబాద్ మండలంలోని చెట్లగౌరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హమీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను నెరవేర్చిందన్నారు. ఆగష్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల ఋణమాఫీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే ఓట్లేసి గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాదిహమీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని గ్రామాలలో చదువుకుని డిగ్రీలు చేసి ఉపాది లేక రోడ్లపై తిరుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సయ్య సత్యనారాయణ, నరేన్‌రెడ్డి, శ్రీహరిగౌడ్, పాల అశోక్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-కౌడిపల్లి



మండలంలోని ధర్మ సాగర్, వెల్మ కన్నె గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు సుమారు 100 మంది గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందపల్లి రాజు మాజీ సర్పంచ్ ప్రకాష్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ ఇంచార్జ్ రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాదవ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు స్వామి. వార్డు మెంబర్ హెంలా కార్యకర్తలు రమేష్, రాము లక్ష్మణ్ , ప్రదీప్ గౌడ్. నరసింహులు గౌడ్. రాయగిరి గౌడ్. పవన్ ప్రదీప్ వారిలో ఉన్నారు అలాగే వెనమకన్న గ్రామం నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కూడా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రెడ్డి నర్సింలు. విజయకుమార్. సాకలి వెంకటయ్య .బాలరాజ్. వార్డ్ మెంబర్ రెడ్డి రమేష్. సర్జన రాములు మాజీ ఉప సర్పంచ్ కైత లక్ష్మణ్. మాజీ సర్పంచ్ జాజాల ప్రకాష్ . రాములు. కాజీపేట కిషన్ తదితరులు పాల్గొన్నారు

నేటి రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-కౌడిపల్లి



నేడు జరగబోయే రాహుల్ గాంధీ, సీఎం సభ విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సాపూర్‌లో గురువారం నాడు జరిగే సీఎం సభకు గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అత్యధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కోరారు. అధికారంలోకొచ్చి ఆరు నెలలు అయినా ఐదు గ్యారెంటీలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.

డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ దినోత్సవం

నవ తెలంగాణ-మెదక్ టౌన్



ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం, యన్. ఎస్. ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ రెడ్ క్రాస్ మానవతా దృక్పథంతో ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ అని, అలాగే యన్. ఎస్. ఎస్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి.దినకర్ చిన్నా రెడ్ క్రాస్ సొసైటీ స్విట్జర్లాండ్ లోని, జెనీవా నగరానికి చెందిన జాన్ హెన్రీ డ్యూన్ హంట్ స్థాపించారని, ఆయన జన్మదినమైన మే 8న రెడ్ క్రాస్ దినోత్సవంగా జరుపుకుంటామని, రెడ్ క్రాస్ సొసైటీ యుద్ధాలు, ఆహార కొరత, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు అండగా నిలిచి, అవసరమైన సహాయం అందిస్తుందన్నారు. ప్రోగ్రాం అధికారి డా. జె. విశ్వనాథం మాట్లాడుతూ విద్యార్థులు యన్. ఎస్. ఎస్, రెడ్ క్రాస్ సొసైటీల్లో వలంటీర్‌గా చేరడం వల్ల సమాజానికి స్వచ్ఛందంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని, దీని వల్ల మానవతా విలువలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. కె. రాజా గౌడ్, డా. జె.విశ్వనాథం, అధ్యాపకులు డా. టి.దినకర్ చిన్నా, రమణ కుమార్, వేణుగోపాల్ రావు, రాజు, మౌనిక విద్యార్థిని, హవిద్యార్థులు పాల్గొన్నారు.

బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 17, 18 తేదీలలో రెండు రోజులపాటు ఉచిత కంప్యూటర్ , కృత్రిమ మేదస్సుపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే పేర్కొన్నారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణను నర్సాపూర్ పరిసర ప్రాంతాల విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి వయసుతో సంబంధం లేదన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా సౌకర్యంతో పాటు భోజన సౌకర్యం ఉంటుందన్నారు. ఈ ఉచిత శిక్షణ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు 9949 95 20 51, 970 3152000 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

బైండోవర్ నిబంధనలో ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

నవతెలంగాణ-మద్దూరు

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.25 వేల జరిమానా విధించినట్లు మద్దూరు ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన జగ్గం రామస్వామి బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా అతన్ని పట్టుకొని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు ఆయన తెలిపారు. ఆరు నెలల వ్యవధిలో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందున అతనికి తహసిల్దార్ రూ.25 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీని ఓడించండి దేశాన్ని కాపాడండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు కే మల్లేశం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని, దేశాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మెదక్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మల్లేశం మాట్లాడుతూ బీజేపీని ఓడించకుంటే దేశానికి ప్రమాదం వచ్చే అవకాశం ఉందని, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశ సంపదను ఆదాని, అంబానికి అమ్మడానికే అబద్ధపు మాటలతో హిందూ మతం, రాముడి పేరుతో ప్రజలకు మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని,ఉపాధి హామీ కూలీలను ఫోటో తీసే విధానాన్ని డ్రోన్ కెమెరా ద్వారా ఫోటో విధానాన్ని ప్రవేశ పట్టింది అన్నారు. కార్మిక హక్కులను పరిష్కరించాలని ఉపాధి కూలీలకు 600 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, రాజు, కిష్టయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నమ్ముకున్న వారిని ముంచే పార్టీ బీఆర్ఎస్



మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-కౌడిపల్లి

నమ్ముకున్న వారిని ముంచే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి శివారులోని నల్లకుంటలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీని గెలిపిస్తే 250 వచ్చే ఉపాధి హామీ కూలి 400 చేస్తామన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో ఇండ్లు ఇవ్వలేమని కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా పేదలకు ఇండ్లు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. నీలం మధు ముదిరాజ్ పేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని ప్రజల అవసరాలు తెలిసిన వ్యక్తిగా మన ముందుకు వచ్చినప్పుడు భారీ మెజారిటీతో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించుకుంటే బాగుంటుందన్నారు. 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే వ్యక్తి నీలం మధు అని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు షేక్ జాఫర్ రూ.8వేలతో పండ్లు, బట్టర్ మిల్క్ అందజేశారు. అనంతరం కౌడిపల్లి మండలం కూకుట్లపల్లితో పాటు పలు గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ గాండ్ల కృష్ణ, రాజిపేట మాజీ సర్పంచ్ లింగం గౌడ్, చార్ల శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్, సుంకే సత్యనారాయణ, మోహన్ గౌడ్, వెంకటేశం, అజ్జు, పత్య నాయక్, శివాంజనేయులు, ఆర్యవైశ్య సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గుప్తా తదితరులున్నారు.

లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ లక్ష్మి శారద

నవ తెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా బార్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ లక్ష్మీ శారద మాట్లాడుతూ మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్సు కేసులు, భార్యభర్తల కేసులు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మొదలగు కేసులను సత్వర పరిష్కారం కోసం రాజీ కుదుర్చుకునే కేసులలో రాజీ కుదుర్చుకోవడం కోసం జూన్ 8వ తేదిన మెదక్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ప్రజలు, కక్షిదారులు తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకునే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్. జితేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రిటా లాల్చంద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, బార్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీపతి రావు, బార్ అసోసియేషన్ అడ్వకేట్స్, ప్యానెల్ లాయర్స్ రీటైనర్ లాయర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య పాంద్రాల దాము ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌లాంటి నాయకుడు హుస్నాబాద్‌కు దొరకడం ప్రజలు చేసుకున్న అదృష్టమని, 70 ఏళ్ల హుస్నాబాద్ చరిత్రలో మంత్రి పదవి తెచ్చుకున్న నాయకులు ఎవరూ లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని తెలియజేశారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 5 గ్యారెంటీలు అమలు చేసిందని, పార్లమెంటు ఎలక్షన్స్ తర్వాత మిగతా పథకాలు కూడా అమలు కానున్నాయన్నారు. కాబట్టి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును రాబోవు ఎలక్షన్స్‌లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షుడు అక్బర్ పాషా, కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకుడు దరావత్ తిరుపతి, రాజు నాయక్, మునిరాజు, సారయ్య, లింగమూర్తి, యూత్ ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, చొక్కం గణేష్, త్రిమూర్తి, మాజీ ఎంపీటీసీ శ్రీను, బందారపు శ్రీను, తదితులున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


బియ్యమందజేత...

మండల కాంగ్రెస్ నాయకుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్ మంత్రి పొన్నం జన్మదినం సందర్భంగా చిన్నకోడూర్ మండలం చెర్ల అంకిరెడ్డి పల్లి గ్రామ శివారులోని వృద్దుల అనాథ ఆశ్రమానికి రూ.25 కిలోల బియ్యమందజేశారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

వెంకట్రామిరెడ్డిని మెదక్ ఎంపీగా గెలిపించాలి

నవతెలంగాణ-మర్కుక్



బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని కాశిరెడ్డిపల్లి, పాములపర్తి, మర్కుక్, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఉపాధి హామీ కూలీలను కలసి కారుకు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు ప్రజలకు మోసపూరిత హామీలు ఇస్తూ మోసం చేస్తున్నాయని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విన్పించడానికి వెంకట్రాంరెడ్డిని మెదక్ ఎంపిగా గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలే తప్ప కొత్త పథకాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ప్రతి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు రూ.12వేల సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేద న్నారు. కేసిఆర్ బస్సు యాత్ర ఫలితంగా ప్రభుత్వంలో చలనం వచ్చి చివరితడికి నీటిని విడదుల చేసిందని, ఆగష్టులో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, రాందాస్ గౌడ్, పత్తి బాబు యాదవ్, ప్రభాకర్, ఎల్లయ్య, రాజు, పాండు,శ్రీనివాస్,గ్రామ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాం

మెదక్ ఎంపీ సీటు కాంగ్రెస్ గెలవాలి

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ- నిజాంపేట



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువకుల భవిష్యత్తు బాగుండాలని మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ అధికారం లో ఉన్న పదేళ్ళలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని..పేదల బతుకులు ఆగమయ్యాయని తెలిపారు. మండల కేంద్రంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రామాయంపేట ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ దేశెట్టి లింగం, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్ అయి పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పంజా మహేందర్, ఎంపీపీ సిద్దరాములు, మండల అధ్యక్షుడు మారుతి, మాజీ సర్పంచ్ లు నరసింహ రెడ్డి,అమార్సెన రెడ్డి,లింగం గౌడ్, పట్టణ అధ్యక్షులు నసిరుద్దీన్, ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెంకటేష్ గౌడ్ ,లక్ష్మణ్ గౌడ్, బాబు , రావి పల్లి మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ- కౌడిపల్లి



నర్సాపూర్ నియోజకవర్గంలో నిర్వహించే కెసిఆర్ రోడ్ షోకు మండలం నుండి మండల అధ్యక్షులు రామ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు వెళ్లారు. బుధవారం మండల బిఆర్ఎస్ నాయకులు మారుమూల గ్రామాల నుండి అధిక సంఖ్యలో వాహనాలలో నర్సాపూర్ రోడ్ షోకు తరలి వెళ్లారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తరపున పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ జడ్పిటిసి కవిత అమర్ సింగ్, ఎంపీటీసీల పురం మండలాధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, ముఖ్య నాయకులు బాన్సువాడ మహిపాల్ రెడ్డి, నాగ్సన్ పల్లి ఎల్లం, మనోహర్ రెడ్డి, సాయ గౌడ్, పోలా నవీన్ కుమార్, ధర్మసాగర్ సత్యనారాయణ రెడ్డి, బంజే శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రాజు గౌడ్, కొండల్ రెడ్డి, శంకర్, మధు గౌడ్, కిషోర్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దేశరక్షణ మోడీతోనే సాధ్యం

రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం

నవతెలంగాణ- రాయపోల్



దేశ రక్షణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం బిజెపి పార్టీకి పట్టం కడుతున్నారని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు బాలమల్లు, శ్రీనివాస్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు విజయం ఖాయం

ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చి ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా నెరవేర్చి తీరుతుందని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. బుదవారం తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో నాయకులు గడ్డి వెంకటేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పార్టీ కాపాడుకుంటుందని ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, నాయకులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, ఆకుల రవి, నరేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెలూన్‌లో అశోక్ గౌడ్ ప్రచారం

నవ తెలంగాణ-నర్సాపూర్



కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఓ హెయిర్ సెలూన్ షాప్‌లో బీసీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ సేవింగ్ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ యాదవ్ గౌడ్, నాయకులు మాణిక్యం గౌడ్, భూషణ్ గౌడ్, చంద్రశేఖర్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులకు జరిమానా

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని గౌరారం విద్యుత్ సబ్ స్టేషన్ లో 2019 సంవత్సరంలో గౌరారం గ్రామానికి చెందిన రామచంద్రం, వెంకటేష్, ఇద్దరు వ్యక్తులు విధులు నిర్వర్తిస్తున్న ఆపరేటర్ సతీష్, మరియు ఏఈ వేణుగోపాలచార్యులను అసభ్యంగా దూషిస్తూ బెదిరించారు. విద్యుత్ ఉద్యోగులు తమని దూషించిన ఇద్దరి వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వారి పై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన తుది తీర్పు బుధవారం రోజున వెలువడింది. కేసుకు సంబంధించిన వాదోపవాదాలు విన్న తరువాత ఇద్దరి ముద్దాయిలకు ప్రథమ శ్రేణి న్యాయాధిపతి ప్రియాంక ఇద్దరికి 6,000 రూపాయల చొప్పున జరిమానను విధించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ.. విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ఆటంకం కల్పించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఉపాధి కూలీల వద్ద ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-వెల్దుర్తి

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు విజయం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మండల పరిధిలో ఆరెగూడెం గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి 100 రోజుల పని కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కుస్తీశేకులు, సీనియర్ నాయకులు బొట్టు బాలేష్, కుక్కల శంకరయ్య, చాకలి బాలేష్, కుస్తీ నెల్లూరు, చాకలి కుమార్, బాబు, నరసింహులు, లక్ష్మయ్య కుస్తీ గణేష్, సిద్దయ్య, ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ రవితేజ, మల్లేష్ జనార్దన్ ఆంజనేయులు, అశోక్ పాల్గొన్నారు.

భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచి, చిన్న పైడి శ్రీనివాస్ రెడ్డితోపాటు సుమారు 40 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి మైనంపల్లి రోహిత్ రావుతో సాధ్యమని కాంగ్రెస్‌లో చేరామన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని నాయకులు మాట్లాడుతున్నారని అందుకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్నారు.

సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్



నవతెలంగాణ-మద్దూరు

భువనగిరి సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ కోరారు. మండలంలోని లద్నూరు, ధర్మారం, గ్రామాలలో సిపిఎం మండల కమిటీతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కార్మిక వర్గం ముద్దుబిడ్డ. ప్రజా సమస్యలె ఎజెండాగా పనిచేసే వ్యక్తి ఎండి జహంగీర్ ను ఎంపీగా గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి మండల కమిటీ సభ్యులు జక్కుల ఎల్లయ్య , గెల్ల కుమార్, కర్రే శ్రీను, నంద ఎల్లయ్య, మరాఠీ హన్మంతు, గుత్తి సిద్దులు, భాస్కర్, రాగుల రవి, లక్మన్, నర్సయ్య సత్తయ్య పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను పరిశీలించిన ఏఈఓ



నవతెలంగాణ-మద్దూరు

అకాల వడగాళ్ల వర్షానికి పంట నష్టపోయిన పంట పొలాలను, మామిడి తోటలను, మద్దూరు ఏఈఓ రాకేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ధర్మారం గాగిల్లాపూర్ గ్రామాలలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి వరి, మామిడి తోటలు పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పంట నష్ట వివరాలను జిల్లా అధికారులకు పంపించారు.

పిడుగుపాటుతో పాడి గేదె మృతి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మంగళవారం రాత్రి పిడుగు పడి కొమ్ము రాజయ్యకు చెందిన గేదె మృతి చెందింది. మండలంలోని దొమ్మాట గ్రామానికి చెందిన కొమ్ము రాజయ్య ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం రాత్రి తన వ్యవసాయ క్షేత్రంలో గేదెకు మేత వేసి ఉంచారు. బుధవారం తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి పిడుగుపాటుకు గురై గేదె మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని తోటి రైతులు తెలిపారు ప్రభుత్వం రాజయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని శివారు వెంకటపూర్ గ్రామానికి చెందిన కొలిపాక సోమయ్య (106) ఇటీవల మృతి చెందాడు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోగు మల్లేశం, బచ్చలి సతీష్, జహంగీర్, పుట్ట సత్తయ్య ,శేఖర్, రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

గజ్వేల్‌కు చేరుకున్న 100 కిలోల భద్రాచల ముత్యాల తలంబ్రాలు



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల దేవస్థానం వారు శ్రీరామకోటి భక్త సమాజానికి అందించిన 100 కిలోల ముత్యాల తలంబ్రాలు బుధవారం గజ్వేల్‌కు చేరుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. అంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామన రామకోటి సంస్థ నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. వారందరికీ తిరిగి ముత్యాల తలంబ్రాలు అందించే బాధ్యత రామకోటి సంస్థకు ఉందన్నారు. గత 25 సంవత్సరాల నుంచి తాను చేస్తున్న సేవను గుర్తించి భద్రాచలంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చి మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం జీవితంలో మర్చిపోలేనన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



నవతెలంగాణ-నంగునూరు

వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాజగోపాల్ పేట్ గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన రైతులను హరికృష్ణ ఓదార్చారు. రైతుల సమక్షంలో జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు జరిగిన నష్టాన్ని వివరించి వెంటనే వారిని ఆదుకోవాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పందించి తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. అకాల వర్షానికి నష్ట పోయిన రైతులకు ప్రభుత్వంతో మాట్లాడి ఆర్థిక సహాయం అందజేస్తామని హరికృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క సతీష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ పాల్గొన్నారు.

జూటా మాటల పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ- మిరుదొడ్డి

మాయమాటలతో హామీ ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న జూటా పార్టీలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు లోకసభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట- భూంపల్లి మండలం మోతేలో అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ రవి, రంజిత్, రాజేశ్వర్, నర్సింలు, రమేష్, చంద్రం, బుచ్చులు, .యాదగిరి, కళాధర్, మురళి. . మహేష్ పలువురు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉడుత మల్లేశ్



నవతెలంగాణ-సిద్దిపేట

బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిద్దిపేట పుల్లూరు గ్రామానికి చెందిన ఉడుత మల్లేష్ యాదవ్ నియమాకమయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ్యులు అర్. కృష్ణయ్య ఉడుత మల్లేష్ యాదవ్‌కు నిమాయక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన అర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో బీసీ బిడ్డల సంక్షేమ కోసం కృషి చేస్తానని చెప్పారు. బీసిలకి ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ , అభివృద్ధి పథకాల్ని అందేలా పోరాటం చేస్తానన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని దీంతో కేసిఆర్‌కు అన్ని ప్రాంతాల్లో అనుకూలంగా మారిందని మెదక్ పార్లమెంటులో గెలుపు ఖాయమన్నారు. కెసిఆర్, హరీష్ రావు నాయకత్వంలో గతంలో అభివృద్ధి భారీగా జరిగిందన్నారు.

బీడీ యజమానుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-గజ్వేల్ :

గజ్వేల్‌లో మంగళవారం బీడీ యజమానుల సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంగళ వారం సాయంత్రం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిడి యజమానుల సంఘం అధ్యక్షుడిగా కోట కిషోర్, ఉపాధ్యక్షులు పులుగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోనాల రాజేశం,కార్యదర్శి చిలుక చంద్ర మౌళి, కోశాధికారి గోవర్ధన్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోట కిషోర్ మాట్లాడుతూ బీడీ యజమానులు నూతన కమిటీని ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. తన మీద నమ్మకంతో అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే కాలంలో పిడి యాజమాన్లకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బీడీ యజమానుల సంఘం సలహాదారులు పేర్ల నర్సింలు, పోచయ్య, అశోక్, నరేందర్, వెంకటేశం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ జాతీయ నేత చాడ ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి :

ఇండియా కూటమిలో భాగంగా గురువారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తారని ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు వెల్లడించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకట స్వామి, మంద పవన్‌లు హాజరవుతున్నారని తెలిపారు. సీపీఐ, భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మధు కోరారు.

మోడీని సైతం ఇంటికి పంపాలి

- ఐఏఎస్ ఆకునూరి మురళి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ 10 సంవత్సరాల దోపిడీదారుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రోడ్డుకు ఈడ్చామని,బ మోడీని ఇంటికి పంపాలని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. బుధవారం మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్‌కు జాగో బస్సు యాత్ర చేరుకుంది. ఇంద్ర పార్క్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోడీ, కేసీఆర్ ఇద్దరూ భారత రాజ్యాంగాన్ని, పజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసి ప్రజా సంక్షేమాన్ని, సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలి అధికారం కొరకు విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న మోడిని గద్దె దించుదామన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్‌లను ఎత్తివేస్తామని పదే పదే ప్రకటిస్తున్న మోడికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్పొరేట్ల అప్పులను రద్దు చేయడం ద్వారా 16 లక్షల కోట్లను అదాని, అంబానీ లాంటి కంపెనీలకు దోచిపెట్టారన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారి దేవుళ్ళ పేరుతో ఓట్లను అడగటం సిగ్గు చేటన్నారు. బస్సు యాత్రలో ప్రొఫెసర్ లు కె.లక్ష్మి నారాయణ, పద్మజాషా, ప్రొఫెసర్ జానయ్య,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,యూత్ లీడర్ పులి నవిన్ కుమార్, గొవర్ధన్ రాయ్, రామ్ చందర్, శ్రీకాంత్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

నీలం మధుకి మద్దతుగా టీపీసీసీ స్టేట్ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలో బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెల్లిందన్నారు. పదేళ్ల కేంద్రంలో ఉన్న బీజేపీ ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని, మతం పేరిట వస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కోపంగా మార్చిన బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, చందు, హుస్సేన్, దిలీప్ కుమార్, వెంకట్, విరరెడ్డి, ప్రకాష్, సరళ, వెంకమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 20వ వార్డులో సిద్దిపేట ఇంచార్జ్ పూజ హరికృష్ణ ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జ్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హబీబ్, పరశురాములు, రహీం, శేఖర్, పప్పీ పాల్గొన్నారు.

సమాజ సేవలో వాసవి క్లబ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుకు వెళుతుందని వాసవి క్లబ్ సభ్యులు శేఖర్ గుప్తా , నంగునూరు సత్యనారాయణ అన్నారు. బుధవారం అంగడి హనుమాన్ దేవాలయం వద్ద పేదలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వేసవికాలంలో వాసవి క్లబ్ అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పట్టణానికి వస్తున్న వందల మంది పేదలకు తాగేందుకు నీరు, తినేందుకు అంబలి, పులిహోర , అన్నదానం, చలివేంద్రాలు తదితర కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-దుబ్బాక

మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామం పోతారంకు చెందిన సుమారు 20 మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో గడీల గోపాల్ రెడ్డి, కేశవ రెడ్డి, రమేష్ రెడ్డి, కొత్త రాజు, ఎల్లారెడ్డి, పలువురున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, యావత్ తెలంగాణ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత మాటల్ని ఎవరూ విశ్వసించడం లేదన్నారు. వెంకట్రామారెడ్డి విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కొత్త కిషన్ రెడ్డి, గ్రామాధ్యక్షులు కల్వకుంట రాజు, బూత్ అధ్యక్షులు నిమ్మ శ్రీధర్ పలువురున్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి



నవతెలంగాణ-గజ్వేల్

కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డిని గెలిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ అన్నారు. బుధవారం 8వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గజ్వేల్ మున్సిపల్‌ను అన్ని రకాల అభివృద్ధి చేసింది కేసీఆర్ అని గుర్తు చేశారు.

ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ చలువే



నవతెలంగాణ-బెజ్జంకి

ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వ చలువనేనని మానకొండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చెన్నారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ శ్రేణులు మజ్జిగను పంపిణీ చేశారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని మేనిఫెస్టో కరపత్రాలతో నాయకులు ఓట్లు అభ్యర్థించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ చిలుముల దేవదాస్, అర్షణపల్లి భూమయ్య, గ్రామ యువ నాయకులు చుక్క సమీకృత్, చిలుముల మల్లేష్, మిట్టపల్లి రాజిరెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి, అర్షనపల్లి అంజయ్య, వంశి, రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గెలిపిద్దాం తెలంగాణను రక్షించుకుందాం



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ పాలనలో ప్రజల బతుకులు ఆగమయ్యాయని, అసమర్థ కాంగ్రెస్ నుంచి తెలంగాణను రక్షించుకునేందుకు కేసీఆర్‌ను గెలిపిద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు బుధవారం పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి మద్దతుగా ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు అండగా ఉందామని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు తుమ్మ భానుచందర్, సీనియర్ నాయకులు గోనె మధుసూధన్, హార్డ్ వర్కర్ పండు,పలువురు నాయకులు, మహిళా కార్యకర్తలున్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలిపించాలి



నవతెలంగాణ-మద్దూరు

భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని. మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ కోరారు. మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంతోపాటు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి క్యామ మల్లేశం కల్పించాలని ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, పిఎసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు చెవిటి మహేష్, నాయకులు ఉమామహేశ్వర్, కనకయ్య బాలస్వామి, మహేష్, పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరికలతో పార్టీ బలోపేతం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేరికలతో రోజురోజుకు కాంగ్రెస్ బలోపేతం అవుతుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అక్కారం, దాచారం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రమ్మ రాజ్యం తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆరు గ్యారెంటీలు ప్రజల దరికి చేరుతున్నాయన్నారు. పేదల కోసం తపనపడే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మద్దతును గెలిపించాలని ఆయన కోరారు. దాచారం, ఆకారం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి పరిపాటి వెంకట్రామారెడ్డి గెలుపు ఖాయమైందని జడ్పీటీసీ సభ్యుడు కడ్తాల రవీందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో బుధవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో నాయకులు తీపిరెడ్డి మహేష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెదక్ గడ్డ... కేసీఆర్ అడ్డా



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ గడ్డ కేసీఆర్ అడ్డా అని, బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి 5వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్‌లతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి ఈ అఖండ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, కోల వెంకటస్వామి గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో శివాలయం, లక్ష్మీ ప్రసన్న నగర్ వీధిలో కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెంకట్రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డ్ కమిటీ అధ్యక్షులు డాకాని బిక్షపతి వార్డు నాయకులు చెప్యాలా మల్లేశం, వడ్డేపల్లి రమేష్, యూసఫ్, షరీఫ్, ఎండి బాబు, గజ్వేల్ శేఖర్, మన్నే వెంకటేష్, మెతుకు సాయిబాబా, గుంద్ర రామచంద్రం, డాకని స్వామి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో ఓడి...17 సీట్లు ఎలా గెలిపిస్తావు



బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

కేసీఆర్ పంజరంలో చిలుకలాగ బయటకు వచ్చి చిలుక పలుకులు పలుకుతున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దుబ్బాకలో ఓడిన రఘునందన్ రావు మెదక్ ఎంపీగా ఎలా గెలుస్తాడని మాట్లాడుతున్న కేసీఆర్ కామారెడ్డిలో బీజేపీ చేతిలో ఓడిపోయి తెలంగాణలో 17 ఎంపీ స్థానాల్లో ఎలా గెలిపిస్తావని రఘునందన్ రావు ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండ దెబ్బ తగిలి హరీష్ రావుకే దమాక్ కరాబ్ అయిందనుకుంటే, కేసీఆర్‌కు సైతం దమాక్ కరాబ్ అయిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డబ్బులు పంచినట్లు రాధకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడిస్తున్నారని గుర్తు చేశారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని స్థానికులను కాదని ఎన్ని కట్టలకు మెదక్ ఎంపీ సీటు వెంకట్రామిరెడ్డికి అమ్ముకున్నావని కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్సీగా వెంకట్రామిరెడ్డి జిల్లా సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. సిద్దిపేట పర్యటన నేపథ్యంలో కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచలేదని సిద్దిపేట వేంకటేశ్వర దేవాలయంలో ప్రమాణం చేయాలని, ప్రమాణం చేయడానికి తాను సిద్ధమని రఘునందన్ రావు సవాల్ చేశారు. మెదక్‌లో బీజేపీ గెలుపు ఖాయమని, కేసీఆర్ కుటుంబం శ్రీ కృష్ణ జన్మస్థానం చేరుకోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, కొత్తపల్లి వేణుగోపాల్, ఉపేందర్ రావు, విభిషన్ రెడ్డి, మార్కండేయులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి



నవతెలంగాణ-వర్గల్ :

మండలంలోని మీనాజీపేట్, తునికి మక్త గ్రామాల్లో బీజేపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వర్గల్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ అమూల్యమైన ఓటుతో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడి వారికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీరాం శ్రీకాంత్, రవీందర్ గౌడ్, రమేష్, సాయి, శ్రీనివాస్, సంపత్ గౌడ్, దత్రపు హరీష్ పాల్గొన్నారు.

మెదక్ ఎంపీగా అన్నెల లక్ష్మన్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీగా ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) అభ్యర్థి అన్నెల లక్ష్మణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాగట్ల చందు కోరారు. డీఎస్పీ మెదక్ ఎంపీ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్‌కు మద్దతుగా బుధవారం కమ్మర్ పల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్‌కు అండగా నిలబడి ధర్మ రాజ్య స్థాపనకు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ పీ మండలాధ్యక్షుడు జోగు అనీల్, ఉపాధ్యక్షులు కనకరాజు, కార్యదర్శి స్వామి, మండల నాయకులు సాయి పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 9 మే 2024 | www.navatelangana.com

వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-తొగుట

వెంకట్రామిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బుధవారం మండ లం లోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా ఐకెపి వడ్ల కొనుగో లు కేంద్రం వద్ద హమాలి కార్మికులకు, రైతులను ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నందా రం వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. కలిముద్దీన్, బూత్ అధ్యక్షులు మన్నే కనకరాజు, గ్రామ ఉపాధ్య క్షులు బుర్ర ఎల్లా గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మన్నే బాలరాజ్, సీనియర్ నాయకులు గడ్డమీద నారాయణ, భీమ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భీమిరెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, ఎండి షరీఫ్, అన్వర్, వార్డ్ సభ్యులు గౌస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం అంచనా వేయాలి



నవతెలంగాణ -నంగునూరు

అకాల వర్షాలతో పంట పొలాలను పరిశీలించి నష్ట పరిహారం అంచనా వేయాలని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో అకాల వడగళ్ళ, గాలి వర్షానికి అపార నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పంట చేతికి వచ్చే క్రమంలో రైతులు నష్టానికి గురయ్యారు.మామిడి తోటలు చివరి దశకి వచ్చిన సమయంలోనే ఇలా జరగడం చాలా బాధాకరమని గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురం రమేశ్ తెలిపారు. వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి రైతులను పరామర్శించగా చేతికి అందిన కూడు చెదిరిపోయి నట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన తో పాటు ప్రధాన కార్యదర్శి మోతుకూరి ప్రవీణ్, సలహా దారులు అనముల జైపాల్ రెడ్డి, మోత్యూర్ కళ్యాణ్, గ్రామ పెద్దలు ఖైతే కృష్ణమూర్తి, రమణ రెడ్డి, శనిగరం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజలకు కేసీఆర్ అభివాదం



నవతెలంగాణ-గజ్వేల్

మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి నర్సాపూర్ బహిరంగ సభకు వెళ్తున్న మాజీ సీఎం, గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ గజ్వేల్ కేంద్రంలో పది నిమిషాలు ఆగి రోడ్డు పొడుగునా ప్రజలకు అభివాదం చేశారు. ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి , మహిళా కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు ఆధ్వర్యంలో మంగళహారతులు పట్టారు. మహిళా కౌన్సిల్ సభ్యులను బస్సులోకి పిలిపించుకొని కేసీఆర్ కాసేపు మాట్లాడారు. అంతకుముందు గజ్వేల్లో అంబేద్కర్ చౌరస్తాలో బస్సు ఆపి అంబేద్కర్కు పార్టీ కార్యకర్తతో పూలమాల వేయాలని మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య బస్సులోకి వెళ్లి కేసీఆర్ను అడగ్గా, పార్టీ కార్యకర్తతో అంబేద్కర్కు పూలమాల వేయించారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఇంటి వద్ద కేసీఆర్ బస్సు ఆపి చైర్మన్ కుమారుడు నేతి చిన్న సంతోష్ ఆధ్వర్యంలో పూలమాలలు బస్సుపై కురిపించారు. కేసీఆర్ రాకతో పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



- దామరకుంట నాయకులు

నవతెలంగాణ-మర్కుక్

మెదక్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మర్కుక్ మండలం దామరకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తి నర్సింహులు యాదవ్,పుట్ట రవి,ర్యాకం యాదగిరి కోరారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్, దామరకుంట ,చేబర్తి, పాములపర్తి గ్రామాలలో తిరుమలరెడ్డి పత్తి నర్సింలు ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు కు ఓటేసి నీలం మధును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గెలిచి కేంద్రంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం చట్టం తీసుకొచ్చి 100 రోజులు పని కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షుడు వనం అంజనేయులు యాదవ్, గ్రామ ఉపాధ్యక్షులు ప్రభు, పత్తి శంకర్,ఎల్ ప్రసాద్, కే బాబు, బి బాబు, బి రవి గౌడ్, డి రమేష్, ఎం బాలరాజ్, జై బాల్ చందర్, బి బాలయ్య, ఎస్ పరమేష్, బి వెంకటేష్, బి నర్సింలు, యూత్ అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు యాదవ్, కాంగ్రెస్ పార్టీ, తదితరులున్నారు.

కాంగ్రెస్లో భారీ చేరికలు..



- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని కర్కపట్ల గ్రామం నుండి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అప్సర్,బీఆర్ఎస్ గ్రామాద్యక్షులు బింగి శ్రీశైలం యాదవ్, వంద మంది తమ అనుచరులతో కలిసి బుధవారం రాత్రి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే ,డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, ఐలయ్య, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మల్బరీ తోటను పరిశీలించిన పట్టు పరిశ్రమ అధికారులు

- వడగళ్ల వానకు ధ్వంసమైన మల్బరీ ఆకు
- రెండు ఎకరాల్లో ధ్వంసమైన తోట



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలంలోని ముండ్రాయి గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానకు ధ్వంసమైన మల్బరీ తోటను పట్టు పరిశ్రమ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో రాగుల రాజు కు చెందిన 2 ఎకరాల మల్బరీ తోట పూర్తిగా ధ్వంసమైందని, దీనికి సంబంధించిన నష్టపరిహారం అందించేలా ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. వడగళ్ల ధాటికి మల్బరీ ఆకు పూర్తిగా ధ్వంసం కావడంతో రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఇది బాధాకరమైన విషయమన్నారు. దీనికి తోడు పట్టు పురుగులు గూళ్లు అల్లుకునే దశలో ఉండగా ఈదురు గాలుల ధాటికి పురుగులు కిందపడి చనిపోయి రైతు మరింత నష్టపోయాడని తెలిపారు. మల్బరీ తోటను ఆత్మ కమిటీ చైర్మన్ భైరవరెడ్డి, సభ్యులు రంగారెడ్డి, వెంకట్ రెడ్డి పరిశీలించారు. తోటను పరిశీలించిన వారిలో ఏఎస్వో మల్లయ్య తదితరులు హాజరయ్యారు.

పేదల సంక్షేమం కోసం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కషి



నవతెలంగాణ-తొగుట

పేదలకు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు కు మద్దతుగా దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందన్నా రు. భవిష్యత్ లో చేయబోయే అభివృద్ధి కార్యక్ర మాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, నాయకులు గంటా రవీందర్, బుర్ర నరసింహులు గౌడ్, దేవనూ రి పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎండి పరిద్, బైతి స్వామి,గ్రామ కమిటీ అధ్యక్షుడు కనిక స్వామి, పులి రోజు నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

రైతు,కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించండి

- సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-చేర్యాల

రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు చేసిన బీజేపీ ని ఓడించాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నాగ పురి,శభాష్ గూడెం గ్రామాలలో బుధవారం ఇంటింటా, మార్కెట్ లో రైతు, హమాలి కార్మికులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మతతత్వ బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. అనేక పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. కలిసిమెలిసి బతికే ప్రజల్లో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్యన ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కనుకయ్య, దేవేందర్ రెడ్డి, ఇస్మాయిల్, రాజు, బాలు, ప్రకాష్,నర్సింహులు, కనకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి గడ్డపై ఎర్రజెండాను ఎగురవేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

నిరంతరం పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమించే కమ్యూనిస్టు నాయకుడు భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించి భువనగిరి గడ్డపై ఎర్రజెండాను ఎగరవేయాలని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో బుధవారం జహంగీర్ గెలుపు కోసం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ జహంగీర్ ను గెలిపించి, నేడు మత రాజకీయాలకు డబ్బు రాజకీయాలకు తెర లేపుతున్న నాటి జమీందారుల వారసులయిన బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలన్నారు.. మూడోసారి మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే మహిళలపై, దళితులపై, మైనార్టీ ముస్లింలపై, క్రైస్తవులపై, యదేచ్ఛగా దాడులు చేసే అవకాశం తోపాటు రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. వీరిని తిరిగి అధికారంలోకి రానివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులకు కార్మిక, కర్షక వర్గానికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ర రవీందర్, ఎండి. ఏజాస్, కొంగరి కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, రాహుల్, సహదేవులు, నాగరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితమైన సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి: ప్రజలకు సేవ చేస్తూ నిజాయితీ నిష్పక్షపాతంగా వ్యవహరించే సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను గెలిపించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో అభ్యర్థి గెలుపు కొరకు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీగా వ్యవహరించే నాయకులే పార్లమెంట్ కి వెళ్లాలని అలాంటి వాళ్లని ప్రజలు ఎన్నుకోవా లని సూచించారు. 70 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజల సంపదను లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నా రని మండిపడ్డారు. భువనగిరిలో సిపిఎం ను గెలిపిస్తే పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వాలను నిలదీసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేశ రాజకీయాలలో మార్పు కోసం భువనగిరి ఓటర్లే నాంది పలకాలని పిలుపుని చ్చారు. దేశంలో మోది మళ్ళీ గెలిస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రాజ్యాంగాన్ని మార్చి, మత కల్లోలాలు సృష్టించి, దేశ ప్రజల సంపదను దొడ్డిదారిన ఆదానీ, అంబానీలకు దారాదత్తం చేస్తారని అలాంటి మోదిని ఓడించడమే ధ్యేయంగా ప్రజా తీర్పు ఉండాలన్నారు..సిపిఎం పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్,అత్తిని శారద తాడూరు రవీందర్, నాయకులు ఆరుట్ల రవీందర్, సార్ల నరసింహులు, జ్యోతి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

నీలం మధును గెలిపించి రాహుల్కి గిఫ్ట్ ఇవ్వాలి

రాయపోల్ కార్నర్ మీటింగ్ లో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి.

నవ తెలంగాణ- రాయపోల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఏమైనా ఇవ్వాలనుకుంటే మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్గా ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ, రోడ్ షో నిర్వహించి కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి మనం ఏమైనా ఇవ్వాలనుకుంటే మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్గా ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటెలిజెన్స్, సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయని, రాష్ట్రంలో కూడా 14 పైగా ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుదముట్టించామో? ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. 80 శాతం మంది ఉన్నామని, అవకాశాలు ఇవ్వడం లేదని ప్రతిసారి వేదికలపై చెబుతుంటాం, కానీ బీసీ బిడ్డ నీలం మధు రూపంలో అవకాశం వచ్చిందని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపిస్తే పార్లమెంటులో వెనుకబడ్డ జాతుల గొంతుక అయి అభివృద్ధికి దోహద పడతాడని అన్నారు.



ఆలోచించి ఓటెయ్యండి

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు.

రైతుల కన్నీళ్ళకు కారకుడైన వ్యక్తి కావాలో ప్రజల కోసమే సేవ చేస్తున్న వ్యక్తి కావాలో? ఒక్కసారి ఆలోచన చేయాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు అన్నారు. రాయపోల్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. గరీబోళ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిలబడుతుందన్నారు. బిజెపి మాత్రం ఆదాని అంబానీల కోసం పనిచేస్తోందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ధరలు మరింతగా పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించాలని, మెదక్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని మధు అన్నారు. నియోజకవర్గ అభివద్ధి కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాయపోల్ మండలం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు జూనియర్ కళాశాల లేవని పెద్దమ్మ గుడి నుంచి తిరుమలాపూర్ రోడ్డు నిర్మాణం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అభివద్ధికి ఆమడ దూరంలో మండలం ఉందని అనేక సమస్యలు తమ దష్టికి వచ్చాయని మీరందరూ ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే ఈ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, మద్దుల గాల్ రెడ్డి, మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి కష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, నాయకులు కిష్టారెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్ గౌడ్, దయాకర్, దుర్గాప్రసాద్, లక్ష్మారెడ్డి, యాదగిరి, మహేష్, సాజిద్, విజ్ఞాన్, శ్రీనివాస్ చారి, ప్రవీణ్, ప్రశాంత్, అర్జున్, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, రాజిరెడ్డి, కరుణాకర్, రాజు, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -దౌల్తాబాద్

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం, రోడ్ షో దుబ్బాక నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగింది. దౌల్తాబాద్ మండలం వివేకానంద చౌరస్తా నుంచి శివాజీ సెంటర్, మీదుగా రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచార రథంపై దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. దౌల్తాబాద్ కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఆది వేణు, బండారి లాలు, భద్రయ్య, మద్దెల స్వామి, మాజీ అధ్యక్షుడు దశరథ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, రైతన్న, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి మనం ఏమైనా ఇవ్వాలనుకుంటే.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు





నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో బుధవారం రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా బద్దిపడగ గ్రామంలో ఎన్నికల కోసం పార్టీ కార్యాలయాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కష్ణ, దాసరి కిషన్,ఆవుల నాగరాజు,నీల రమేష్, ఎక్క రాజు,కాయితీ రమేష్,దబ్బెట మహేష్, వడ్లూరి నరేష్, ముక్కెర బాపు రాజు, వడ్లూరి పవన్, బడే సాంబయ్య, దేవులపల్లి చింటూ,చుక్క సతీష్,దేవులపల్లి ప్రసాద్, శంకర్,బట్ట పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కుందన్వానిపల్లి గ్రామంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి సారయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తిరిగి పార్లమెంటు ఎన్నికల్లో కొత్త హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెడుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం కు మద్దతుగా బుధవారం చేర్యాల మండలంలోని వీరన్నపేట, ముస్త్యాల, రాంపూర్, ఆకునూర్, దొమ్మాట, గుర్జకుంట తదితర గ్రామాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ కు ఓటువేయాలని ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో రైతులకు పెట్టుబడి, భరోసా అందించడంలో, 18నుండి 57 సంవత్సరాల మహిళలకు 2500రూపాయలు, కల్యాణ లక్ష్మీ లక్షరూపాయలతో పాటు తులం బంగారం ,పెన్షన్ల 4వేల కు పెంపు,సాగు,తాగునీరు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, చదువుకుంటున్న యువతులకు స్కూటీలు, నిరుద్యోగ భతి, అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆకునూరు గ్రామం లో అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.రైతులను కలసి వారితో మాట్లాడారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. గత వారం రోజుల పైగా ధాన్యాన్ని అమ్మకానికి తీసుకోని వస్తే అధికారులు కొనుగోళ్లు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రైతుల నుండి ధాన్యాన్ని ఆలస్య చేయకుండా కొనాలని అన్నారు.రైతులు అధైర్య పడవద్దని తాను అందుబాటులో ఉంటానని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి,పెడతల ఎల్లారెడ్డి, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్కు అండగా నిలవాలి

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ కలను సాకారం చేసి, అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిల వాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడి పల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఎల్ బంజేరు పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఉమ్మడి మెదక్ జిల్లా అడ్డా గా నిలిచిందన్నారు. సిద్దిపేట బిడ్డ కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి జీవం పోశా రని, వచ్చిన తెలంగాణలో కేసీఆర్ ను నిలబెట్టా రని తెలిపారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మోసం చేశాడన్నారు. కష్టకాలంలో బీఆర్ఎస్ కు అండగా నిలవాలని కోరారు. కలెక్టర్ గా పరిపాలనా అనుభవం ఉన్న వెంకట్రామరెడ్డి కి ఎంపీ గా అవకాశం కల్పించాలన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం లేని లోటు స్పష్టం గా కనిపిస్తోందని, కేసీఆర్ బస్సు యాత్రకు అడుగ డుగునా నీరాజనం పడుతున్నారన్నారని తెలి పారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరంపల్లి స్వామి, బూత్ అధ్యక్షులు అల్వాల గణేష్, నాయ కులు బిక్కనూరి శ్రీశైలం, డబ్బికారి పెంటొజీ, మంతూరి రమేష్, ఆనందం, సుతారి రాములు, స్వామి, నర్సింలు, యువ నాయకులు పాల్గొన్నారు..

అబద్దాల పునాదుల పార్టీకి ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమటి రెడ్డి వెంకట నర్సింహారెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి మాట తప్పారని ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమటిరెడ్డి వెంకటనర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతును రాజుగా చేసిందని బీడు వారిన భూముల్లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను మల్లన్న సాగర్కు మళ్లించి దుబ్బాక నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ కి దక్కిందన్నారు. సర్కారు తుమ్మలు మొలిచిన చెరువుల్లో మిషన్ కాకతీయ ద్వారా పూడిక తీసి ఊర చెరువులు జీవం పోసిన ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధుకు దిక్కు లేదు. రైతు బీమా బంద్ చేసాడని ఆరోపించారు..బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గురించి రాయపోల్ మండల ప్రజలకు తెలియంది కాదని ఉప ఎన్నికల్లో కేంద్ర నిధులతో అభివద్ధి చేస్తానని చెప్పి మోసం చేశాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దాయకర్, మాజీ రైతుబంధు అధ్యక్షులు మున్నా, గ్రామ అధ్యక్షులు బాల నర్స్, నాయకులు యాదగిరి గౌడ్, నవీన్ గౌడ్, మల్లేష్, రమేష్ గౌడ్, మధు, మల్లేశం, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రైతులకు మేలు



నవతెలంగాణ-మనోహరాబాద్

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా లాంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకుంది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు డి. నరేష్‌ముదిరాజ్, ఉద్యమ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు మంగ్యానయాక్‌లు తెలిపారు. బుధవారం మండలంలోని కూచారం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి మద్దతిచ్చి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ ఉన్నపుడే సకాంలో రైతు బంధు వచ్చిందని, కళ్యాణలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఇప్పటి వరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్‌రంజన్‌గౌడ్, క్రిష్ణ, యాదగిరి, ప్రేమ్, నందు, మురళి, రమేష్, నరేష్, రాజు, శ్రీను, మధు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 34, 35, 36 వార్డులలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టింది. నాయకులు పూజల హరికృష్ణ, తాడూరు శ్రీనివాస్ గౌడ్, నరుకుల శివప్ప, ధర్పల్లి చంద్ర, గూడూరు శ్రీనివాస్, చింది రెడ్డి తిరుపతిరెడ్డి, అతు ఇమామ్, వంగరి నాగరాజులు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చిన అరు గ్యారెంటీలు ప్రతి నిరుపేద కుటుంబానికి అవసరమేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూడలేకనే బీఆర్ఎస్, బీజేపీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరుకుల చెన్నప్ప,వార్డ్ ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-నార్సింగి



కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీఅభ్యర్థి నీలం మధు విజయం కోసం పట్టణ కేంద్రంలోని 211 బూత్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ రఫీక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండల పరిధి గ్రామమైన శేరిపల్లి లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన అతి కొద్ది కాలం లో జరిపిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. పట్టణ కేంద్రంలో మండల, పట్టణ, మైనారిటీ అధ్యక్షులతో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి బాబి, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల ఫిషర్ మన్ అధ్యక్షుడు సుధాకర్, టెలికాం బోర్డ్ మాజీ మెంబర్ అంచనూరి రాజేష్, ఎండీ సాదఖ్, ఎండీ యునుస్, ఖుర్షీద్ ఖాన్, చిగుళ్ల ప్రభాకర్, షకీల్ తదితరులు పాల్గొన్నారు. శేరిపల్లి లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ తో పాటు తాల్ల చిన్న కృష్ణ గౌడ్, చెల్మం మల్లేష్, నర్సా గౌడ్, బాలాజీ, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలని జెడ్పీటీసీ ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో హిందువుల మనోభావాలను కాపాడింది నరేంద్ర మోడీ అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించి హిందువుల మనోభావాలు కాపాడగలిగారన్నారు. మెదక్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రఘునందన్ రావుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జాల పోచయ్య, ఆముదరాజు, సిద్దరాంరెడ్డి, చెరువురాల చంద్రశేఖర్, పంజా బాబు, మెకానిక్ రాజిరెడ్డి, గేరిగంటి బాబు, మేకల రమేష్, జాల మనమ్మ, పున్నవ్వ, గేరుగంటి పద్మ, మంగలి రామవ్వ , తదితరులు పాల్గొన్నారు.

నేల రాలిన పంటల పరిశీలన

నవ తెలంగాణ-అక్కన్నపేట



మంగళవారం కురిసిన అకాల వర్షంతో అక్కన్నపేట మండలం రామవరం, గండిపల్లి, నందారం, పోతారం(జె), గ్రామాలలో పంట నష్టం జరిగింది. ఈ సందర్భంగా రామవరం ఏఈఓలు, మిట్టపల్లి సింధూజ, శేఖర్ లు పంట పొలాలను సందర్శించారు. అనంతరం క్లస్టర్ పరిధిలో ఎంతవరకు నష్టపోయిందని ఉన్నత అధికారులకు సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు తదితరులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే స్వేచ్ఛ

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవ తెలంగాణ - సిద్దిపేట



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు, మీడియాకు స్వేచ్ఛ వచ్చిందని మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి వర్గానికి చెందిన నీలం మధు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, బడుగు, బలహీన వర్గాలు వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఐక్యతను చాటాలన్నారు. పూర్తిస్థాయిలో ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలిపోతుందని అంటున్నారని, కానీ ప్రభుత్వాన్ని నడిపే సమర్థత సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఉందన్నారు. జవాబుదారీతనానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 14 - 15 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి అందించాలని, దేశంలో అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాల చెందినవారు మంత్రులు అవుతారని అన్నారు. ప్రశ్నించేతత్వం ప్రతి ఒక్కరికి రావాలని కోరారు. నీలం మధుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

పొట్లపల్లిలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా పొట్లపల్లి స్వయం భూ రాజేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో అభిమానులు , పార్టీ కార్యకర్తల మధ్య మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట అంతా కాంగ్రెస్ మయం : ఐలయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట కాంగ్రెస్ మయమైందని మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య అన్నారు. బుధవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్లంపల్లి ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, మోతుకులపల్లి మాజీ సర్పంచ్ రాగుల సమ్మయ్య, అందె మధురయ్య, గొల్లపల్లి ఉప సర్పంచ్ బినవేణి కనుకయ్య, చౌటపల్లి రజక సంఘము అధ్యక్షులు కొలుగూరి వెంకటయ్య, మసిరెడ్డి తండాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ మాలోత్ బావుసింగ్ తో పాటు 100మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పెట్టిన పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మసిరెడ్డి తండా బూత్ ఇంచార్జి బైకని శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ బండి కుమార్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ మార్క తిరుపతి, అక్కన్నపేట యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పత్తిపాక త్రిమూర్తి, సూదుల సతీష్, గొల్లపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గుడాల నాగులు, తదితరులు, పాల్గొన్నారు.

నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం

నవతెలంగాణ -నంగునూరు



మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయమని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హరికృష్ణ స్పష్టం చేశారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నంగునూరు లోని వివేకానంద కాలనీ, నల్లపోచమ్మ రోడ్డు కాలనీ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం మధు గెలుపు కోసం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మొత్తం కదిలారని అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామం, సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, నాయకులు గౌర బోయిన సంపత్, చెలికాని యాదగిరి యాదవ్, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివప్రసాద్ గౌడ్,రాగుల కష్ణ, రాగుల కనకయ్య,దేవులపల్లి రాజు,దాసరి కిషన్,ఎక్క రాజు, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి చింటూ, శ్రీకాంత్, సాంబయ్య, ముఖరం, హరీఫ్, చాంద్ పాషా, దేవులపల్లి శంకర్, దేవులపల్లి ప్రసాద్ తదితరులు హాజరైనారు.

వెంకట్రామిరెడ్డి ట్రస్టు ద్వారా పేదలకు సేవలు

నవతెలంగాణ -నంగునూరు

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ట్రస్టు ద్వారా పేదలకు సేవలు, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.బుధవారం వెంకట్రామిరెడ్డి సేవలను వివరిస్తూ నంగునూరు మండలం లో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లారు.వడ్ల కొనుగోలు కేంద్రంలో హమాలి కార్మికులతో మాట్లాడారు..ఈ ప్రచారంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ లు,సొసైటీ చైర్మన్ లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడో విడత సామాజిక తనిఖీ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ చెన్నా రెడ్డి ఆధ్వర్యంలో మూడో విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ విరోజా, డీవీఓ శ్రీహరి, అంబుడ్స్మెన్ ప్రభాకర్, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి, ఎసార్పీ జీవన్, ఎంపిడిఓ చెన్నా రెడ్డిలు మాట్లాడుతూ మండల పరిధిలోని తొమ్మిది గ్రామ పంచాయితీలకు సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించామని పేర్కొన్నారు. ఈ ఆడిటింగ్‌లో టెక్నికల్ తప్పిదాల వల్ల, లెక్కల తప్పిదాల వల్ల, రికార్డులు సమర్పించకపోవడం వల్ల 37వేల256 లు రికవరీలు, 38వేల జరిమానాలు ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించి బాధ్యులకు నోటీసులు జారీ చేస్తామని, ఒకవేళ వీటికి సంబంధించిన లెక్కల రుజువులు సమర్పిస్తే అట్టి మొత్తానికి మినహాయింపు ఉంటుందని, లేని యెడల జరిమానాలు ఖచ్చితంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు అన్ని గ్రామ పంచాయితీలలో 100 పని దినాలు కల్పించి వలసలను నివారించే బాధ్యత అందరిదీ అని, ఇప్పటి వరకు అందరి సహాయ సహకారాలు లభించాయని, ముస్ముందు కూడా ఇంకా బాగా చేయాలని విరోజా సంభందిత సిబ్బందికి కోరారు. ఉపాధి హామీ పథకం కూలీలతో రైతుల వ్యక్తిగత పనులు కూడా చేయించాలని, తద్వారా రైతులకు సహాయం చేసినట్లు అవుతుందని అన్నారు. వ్యక్తిగత పనుల గురించి వివరిస్తూ రైతుకు ఇంకుడు గుంత అవసరం ఉన్నా, భూమి చదును చేయాల్సి ఉన్నా, పండ్ల తోటలలో, కోళ్ల ఫారాలలో, పశువుల షెడ్లలో ఉన్న పనులను చేయిస్తే కూలీలకు పనులు రైతులకు సహాయం, జీవ రాశులకు మేలు కలుగుతుందని వివరించారు. నర్సరీ, చెట్ల పెంపకం లో మండలానికి తెలంగాణ రాష్ట్రం లో 6వ స్థానం రావడం అందరికీ గర్వ కారణం అని, సంబంధించిన అధికారులకు, మండల ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. దాదాపు అన్ని పంచాయితీలలో వంద శాతం చెట్లను సరంక్షించడం జరుగుతుందని అన్నారు. నార్సింగి మండలానికి ఇతర మండలాల వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీ లు, ఇంఛార్జి ఏపీఓ రాజేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ స్వామి, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక గూటి పక్షులే

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

నవతెలంగాణ-మెదక్



కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక గూటి పక్షులేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ మెదక్ రోడ్ షోలో మాట్లాడిన విషయాలు బాధాకరమన్నారు. దుబ్బాకలో రఘునందన్ రావు చెల్లని నోటు అని చెప్పిన కేసీఆర్ సైతం కామారెడ్డిలోనూ పోటీ చేసి ఓడిపోయారనే విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. కేసీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరికాదన్నారు. ఏడుపాయల 100 కోట్లు ఎవరూ ఆపారని, మెడికల్ కళాశాల మెదక్ కు ఎప్పుడు ఇచ్చారని ప్రశ్నించారు. మెదక్ మీద చిత్త శుద్ధి ఎక్కడ ఉందని అడిగారు. మెదక్‌కు మంచి చేస్తే మెదక్ ప్రజలు ఎందుకు ఓడగొట్టారని అడిగారు. మెదక్ ప్రజలు చైతన్యవంతులు కాబట్టే కేసీఆర్ ను పద్మను ఓడగొట్టారని తెలిపారు. మెదక్ జిల్లాను తరలించాలని ఎవరు ఆలోచించినా ఊరుకోను అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అలాంటి ఆలోచన చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అబద్దాల పార్టీలని, అవినీతి పునాదుల మీద కుటుంబ పరిపాలన చేసినట్లు తెలిపారు. మెదక్ పార్లమెంట్ లో అన్ని సర్వేల్లో రఘునందన్ కు అనుకూలంగా ఉన్నాయన్నారు. మెదక్ వచ్చి మాట్లాడే హక్కు కేసీఆర్ కు లేదన్నారు. ఎన్డీఎస్ఎల్ ను 100 రోజుల్లో ప్రారంభిస్తా అని చేయలేదు అని తెలిపారు. దేశంలో ఏ కలెక్టర్ చేయని విధంగా అప్పటి సీఎం కేసీఆర్ కాళ్ళు మొక్కి దొడ్డి దారిన ఎమ్మెల్సీ అయి ఇప్పుడు సేవా పేరిట వస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుటుంబ పార్టీలు అని, అవినీతి పునాదుల మీద కొనసాగుతున్నట్లు తెలిపారు. మోడీ ప్రధాని అయ్యాక రాష్ట్రానికి ఇచ్చిన నిధులను సీఎం కు పోస్ట్ చేశామని, మాజీ సీఎం కు రిజిస్టర్ పోస్ట్ చేస్తామన్నారు. ఓటు ద్వారా ప్రజలు గుణపాఠం చెప్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ సమావేశంలో నాయిని ప్రసాద్, సుభాష్ చంద్ర గౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భూ బకాసురుడు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట



బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భూ బకా సురుడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో ఉపాధి హామీ పను ల వద్ద కూలీలతో సమావేశమై మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఐదు గ్యారంటీలు అమలు చేసిందన్నారు. ఆరవ గ్యారెంటీ రైతు రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చార ని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 కు గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యు త్, ఆరోగ్యశ్రీ పథకం రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షల పెంపు తదితర హామీలను అమలు చేసిం దని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పనిచేస్తుందని మరోసారి నిరూపితం అయిందన్నారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట రామిరెడ్డి ఒక భూ బకాసురుడు అని రైతుల పట్ల ఆయనకు ఉన్న చిన్న చూపు పలు సందర్భాల్లో బయటపడిందని ఆరోపించారు. రైతుల భూము లు నిర్ధాక్షిణ్యంగా గుంజుకొని అరకురా పరిహారా లు ఇచ్చి బెదిరింపులకు గురిచేసి రైతుల ఆత్మ హత్యలకు కారనమైన వ్యక్తి అని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పుతూ 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంద న్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలువేరి రామ్ రెడ్డి, జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, గంట రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, నాగరాజు, మల్లయ్య, చంద్రయ్య కనకయ్య, సిద్దా రెడ్డి, ఎల్లం, జూపల్లి స్వామి, కర్నాకర్ రెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, భూపతి రెడ్డి, యతిరాజం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు

నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త

బీఆర్ఎస్ పాలనలో వైశ్యులపై దాడులు

బిజెపి రాష్ట్ర నాయకులు చీకొటి ప్రవీణ్

నవ తెలంగాణ-సిద్దిపేట



పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త అన్నారు. బుధవారం పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ లో జరిగిన బిజెపి వైశ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం మూడోసారి మోడీ ప్రధాని కావడం అవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాన్సర్ కంటే ప్రమాదకరమని, మహిళలకు, రైతులకు, యువతకు, అనేక వాగ్దానం చేసి మోసగించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్ళినా స్థానిక దేవుళ్లపై ఓట్లు పెట్టుకుంటున్నాడని, కానీ వాటిని నెరవేర్చడం లేదన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు చీకటి ప్రవీణ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో వైశ్యులపై అనేక దాడులు జరిగాయని అన్నారు. ఏదైనా వ్యాపారం మంచిగా జరుగుతుంటే అందులో పార్ట్నర్షిప్ లు స్థానిక ఎమ్మెల్యే తీసుకున్నాడని ఆరోపించారు. మన కుటుంబాన్ని మనం కాపాడుకోవాలంటే బిజెపికి ఓటేయాలి అన్నారు. రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ ఈరోజు వైశ్యులు ఇంతమంది ముందుకు వచ్చి సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే అమర్నాథ్, కేదారినాథ్ యాత్రలకు వెళ్లే భక్తుల కోసం ఇక్కడ సంస్థలు చేస్తున్న కృషికి ఆ ప్రాంతాలలో స్థలం ఇప్పించడానికి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సుమారు 50 మంది వైశ్య నాయకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, విభీషణ్ రెడ్డి, వైశ్య సంఘం నాయకులు తమ్మిశెట్టి వీరేశం, ఉప్పల భూపతి, కొత్తకొండ రాజు, సంతోష్, వేణు, ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు ముదిరాజ్ విజయం ఖాయం

నవతెలంగాణ -నంగునూరు



మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజయం ఖాయమని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హరికృష్ణ స్పష్టం చేశారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నంగునూరు లోని వివేకానంద కాలనీ, నల్లపోచమ్మ రోడ్డు కాలనీ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం మధు గెలుపు కోసం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మొత్తం కదిలారని పేర్కొన్నారు. నీలం మధు గెలుపే లక్ష్యంగా గత మూడు రోజులుగా సిద్దిపేట నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపు కోసం ప్రచారం చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామం, సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య నాయకులు గౌర బోయిన సంపత్, చెలికాని యాదగిరి యాదవ్, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివప్రసాద్ గౌడ్,రాగుల కృష్ణ, రాగుల కనకయ్య,దేవులపల్లి రాజు,దాసరి కిషన్,ఎక్క రాజు, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి చింటూ, శ్రీకాంత్, సాంబయ్య, ముఖరం, హరీఫ్, చాంద్ పాషా, దేవులపల్లి శంకర్, దేవులపల్లి ప్రసాద్ తదితరులు హాజరైనారు.

6 గ్యారంటీలు అమలు చేసి ఓట్లు అడగాలి



నవతెలంగాణ-గజ్వేల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి ఓట్లు అడగాలని బీఆర్ఎస్ నాయకుడు, సిద్దిపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ స్థానం నుంచి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడం కాదని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

గజ్వేల్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఏసీపీ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ బి.అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి తెలిపారు బుధవారం గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో గజ్వేల్ పట్టణంలో ఫ్లాక్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఇంద్ర పార్క్, ఓల్డ్ గజ్వేల్, కోట మైసమ్మ టెంపుల్, పాండవుల చెరువు, ఎస్సీ కాలనీ, ఎల్లమ్మ టెంపుల్, శివాజీ స్టాచ్, పిడిచెడ్ రోడ్, హాస్పిటల్ చౌరస్తా, గుర్రపు బొమ్మ, కోర్టు చౌరస్తా, ప్రజ్ఞాపూర్ రోడ్, అంబేద్కర్ సర్కిల్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ గురించి ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ సభ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ దానినివినియోగించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

-ఓటు వేసిన గజ్వేల్ సీఐ సైదా

నవతెలంగాణ- గజ్వేల్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా గజ్వేల్ సిఐ సైదా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం జిల్లా యంత్రాంగం తో కలిసి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వినోద్ కుమార్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-బెజ్జంకి

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ కోసం ప్రశ్నించే గొంతుక కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్‌ను ప్రజలు ఆశీర్వాదించి అవకాశమివ్వాలని బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్ బుధవారం ప్రజలను విజ్ఞప్తి చేశారు. మతవిద్వేషాలు రెచ్చకొట్టి బీజేపీ, అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వాలు పబ్బం గడుపుతున్నాయన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలని మోహన్ ఓటర్లను కోరారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

నవతెలంగాణ -గజ్వేల్ రూరల్

గజ్వేల్ మున్సిపాలిటీలో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి గ్రామంలో పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లిలో పేకాట ఆడుతున్నారని గుర్తించమన్నారు. ఈ పేకాట స్థావరం పై దాడి లో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్దనుండి రూ. 7 వేలు, 3 మొబైల్ ఫోన్లుస్వాధీనంచేసుకున్నమన్నారు.గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి రోడ్డులో ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని అమ్మదగిన సమాచారంపై దాడులు నిర్వహించమన్నారు.ఈ దాడుల్లో నిరుడి రాజు నెంటూర్, మహమ్మద్ షాదుల్లా గజ్వేల్, మహమ్మద్ రహీం,గజ్వేల్ గుర్తించమన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్లల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేకమన్నారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

నేటికి కాంగ్రెస్ అభివృద్ధి ఆనవాల్లే..

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఆనావాల్లే కనిపిస్తున్నాయని..బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులేమి లేవని కాంగ్రెస్ యువజన నాయకుడు జేరిపోతుల మధు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కాంగ్రెస్ యువజన నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఎంపీ ఎన్నికల్లో అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటేసి గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.బక్కోళ్ల శంకర్,భువనగిరి మధు,జేరుపోతుల సునీల్,లింగాల మహేష్,బోనగిరి అశోక్,బోనగిరి అనిల్,అనంతగిరి శ్రీనివాస్,జంగిటి అరుణ్,కొత్తల దిలీప్,పొన్నాల గోపి,లింగాల లక్ష్మణ్,రాజు,మహంకాళి రాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

నవతెలంగాణ-తొగుట : వడ్డె యాదయ్య అనారోగ్యం మృతి చెందడం బాధాకరమని మాజీ సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం అన్నారు. బుధవారం మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన వడ్డే యాదయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు గ్రామస్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న మధు కుటుంబానికి ఎల్లవేళలా తోడు నిలవాలని గ్రామ పార్టీ శ్రేణులకు ఆదేశించారు. తన వంతు రూ. 4 వేలు ఆర్థిక సహాయం అందజేయాలని పార్టీ నాయకుల తెలిపారు. వారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్, మండల ఉపాధ్యక్షులు బెజ్జానబోయిన అనిల్, ముదిరాజ్ సంఘం నాయకులు అక్కరం సత్తయ్య, ఓలపు నారాయణ, మాజీ సర్పంచ్ కొత్త పల్లి సత్త య్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము లు, షఫీ, ఆంజనేయులు, కనేష్, నర్సింలు, బాల కృష్ణ, స్వామి చరణ్ తదితరులు పాల్గొన్నారు.